క్లుప్తంగా

ఘనంగా రాహుకేతు పూజలు


విశేషాలంకారంలో స్వామి, అమ్మవారు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి శివాలయంలో సోమవారం రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించారు. స్వయంభు శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి మూలవర్లకు ఉదయం అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో రాహుకాల సమయం ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల మధ్య రాహు, కేతు, సర్పదోష నివారణ పూజలు చేపట్టారు. ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దోషనివారణ చేసుకున్నారు. అనంతరం మొగిలీశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వారిచే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మునిరాజు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

19న హుండీ లెక్కింపు

కాణిపాకం(చిత్తూరు రూరల్): కాణిపాక శ్రీవర సిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఈఓ వెంకటేశులు తెలిపారు. ఉదయం 7 గంటలకు దేవదాయశాఖ నిబంధనల మేరకు ఈ లెక్కింపు ఉంటుందని ఈఓ పేర్కొన్నారు.

శ్రీనివాసశర్మకు స్వర్ణకంకణం బహూకరణ


స్వర్ణకంకణాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు పాణ్యం శ్రీనివాసశర్మను జాతక రత్న అవార్డుతో సత్కరించారు. హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలో శ్రీక్రోధినామ ఉగాది జ్యోతిష్య సమ్మేళనాన్ని నిర్వహించారు. సమ్మేళనంలో శ్రీనివాసశర్మ జాతక రాజయోగం, వివాహ విషయం, పరిహారాలకు సంబంధించి విశేషంగా వివరించారు. దీంతో సంస్థ నిర్వాహకులు ఆయన్ని జాతక రత్న అవార్డుతో సత్కరించి స్వర్ణకంకణాన్ని బహూకరించినట్లు తెలిపారు.

ఉగాదికి ముస్తాబు


విజ్ఞాన తేజ స్కూల్‌లో ఉగాది సంబరాలు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం ఉగాది వేడుకలకు ముస్తాబైంది. నగరంలోని ఆలయాలను సోమవారం శోభాయమానంగా తీర్చిదిద్దారు. విద్యుత్‌దీపాలంకరణలతో అలంకరించారు. ఆలయాల్లో మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం పంచాంగ శ్రవణం చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిస్తారని ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో చర్చివీధిలో అమ్మకాలు జోరందుకున్నాయి. మామిడికాయ, వేపకు పూలు, మామిడి ఆకులు వంటివి విక్రయానికి తెచ్చిపెట్టారు. వీటి కొనుగోలులో ప్రజలు బిజీగా కనిపించారు.

విజ్ఞానతేజ స్కూల్‌లో..

మండలంలోని విజ్ఞానతేజ పాఠశాలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ఉగాది పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, రంజనీ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ టాలెంట్ సెర్చ్‌లో విద్యార్థి ప్రతిభ


హిమాన్షు గుప్తకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఏజీఎం సురేష్

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని తపోవనం వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి హిమాన్షు గుప్త నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో ప్రతిభ చాటాడు. 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ఇటీవల నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో 7వ తరగతి చదువుతున్న హిమాన్షుగుప్త మొదటి స్థానంలో నిలిచి ల్యాప్‌టాప్, గోల్డ్‌మెడల్, ప్రశంసాపత్రాన్ని ఆ పాఠశాల ఏజీఎం సురేష్ మంగళవారం ఆ పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జి చక్రధర్, ప్రిన్సిపల్ నాగరిక తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి.. భవితకు పెట్టుబడి

- పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా
- మండలంలో 3,326 మంది లబ్ధిదారులు
- నాలుగేళ్లలో రూ.18.5 కోట్ల లబ్ధి
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు


ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

ఐరాల: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మఒడి పథకం లక్షలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోంది. పేద, మధ్య తరగతి పిల్లల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. పిల్లల చదువులపై ఆందోళనతో ఉన్న తల్లులకు సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఈ పథకం ఎంతో ఊరటనిస్తోంది. దీంతో నిరుపేదలు, మధ్య తరగతికి చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. నవరత్నాల్లో ఒకటైన అమ్మఒడి పథకాన్ని 2019–20 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని 70 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేశారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం నాలుగేళ్లుగా అమ్మఒడి పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ఈ పథ కం కింద నాలుగేళ్లలో రూ.18.50 కోట్లు అందించారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి కుటుంబంలో ఒక విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు అందించారు. దళారుల బెడద లేకుండా నేరుగా వారి తల్లి బ్యాంకు ఖాతాలోకి నగదు జమచేస్తున్నారు. ఏటా వేలాదిగా విద్యార్థులు ఈ పథకంతో లబ్ధి పొందుతున్నారు.

ఆన్‌లైన్‌లో వివరాలు..

పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేసి పథకానికి సంబంధించిన వెబ్‌సైట్‌లో ఉంచారు. విద్యార్థుల పేర్లు, తల్లులు, సంరక్షకుల బ్యాంకు ఖాతా నంబర్, బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్, ఆధార్, రేషన్ కార్డుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఏదైనా లోపాలు ఉంటే పాఠశాల హెచ్ఎంను సంప్రదించి సరిదిద్దుకునే అవకాశాన్ని కల్పించారు.

టాయిలెట్ల నిర్వహణకు రూ.వెయ్యి

అమ్మఒడి పథకం కింద విడుదలయ్యే రూ.15వేలల్లో, రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుంది. మిగిలిన రూ.2 వేలను డిస్ట్రిక్ టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ (డీటీఎంఎఫ్)కు రూ.వెయ్యి, డిస్ట్రిక్ స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్ (డీఎస్ఎంఎఫ్)కు రూ.వెయ్యి జమ చేస్తుంది. ఇలా విద్యార్థులకు వసతులు కల్పించడంతో వారిని కూడా భాగస్వామ్యం చేస్తుంది. జిల్లా కలెక్టర్ నియంత్రణలో డీటీఎంఎఫ్, డీఎస్ఎంఎఫ్ నిర్వహిస్తున్నారు.

విద్యార్థుల తల్లుల సంబరం

పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్న కారణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకానికి నాంది పలికారు. ఏటా ప్రభుత్వ, పైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.15 వేల నగదు వారి తల్లులు, సంరక్షురాలి ఖాతాల్లోకి జమ చేయాలని ప్రజాసంకల్ప పాదయాత్రలో నిర్ణయించారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పథకాన్ని అమలు పరిచారు. అందుకు అనుగుణంగా నాలుగేళ్లలో ఖాతాల్లోకి నగదు జమ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంబరం చేసుకుంటున్నారు. ఇకపై తమ బిడ్డలను చదివించడానికి ఇబ్బందులు ఉండవని తల్లులు చెబుతున్నారు.

తల్లులకు ప్రభుత్వం అండ

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకానికి శ్రీకారం చుట్టారు. మండలంలో 19 గ్రామ సచివాలయాల పరిధిలో చదువుతున్న 3,326 మంది విద్యార్థులకు నాలుగేళ్లలో తల్లుల ఖాతాలో రూ.18.50 కోట్లు జమ చేయడం విశేషం.

మేనమామలా తోడు



పిల్లల చదువు చాలా తేలికగా మారింది. కష్టం తెలియకుండా పిల్లలను చదివించుకుంటున్నాం. ప్రైవేటు స్కూలుల్లో చదువుతున్నట్లు ఉంది. సీఎం జగన్ నా కుమార్తెకు మేనమామలా అన్నీ చూసుకుంటున్నారు. మా పిల్లలను చదివించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతోంది. ప్రారంభం నుంచి ఈ పథకం అందుకుంటున్నా.

– దేవి, విద్యార్థిని తల్లి, ఐరాల

జగనన్న రుణం తీర్చుకోలేనిది



చదువు వ్యాపారంగా మారిన తరుణంలో పేదవాడు కొనుక్కోలేని ఎత్తుకు వెళ్లింది. దీనిపై దృష్టిం సారించిన జగనన్న అమ్మ ఒడి పథకం మా పిల్లలకు వరంగా మారింది. ఏటా రూ.15 వేల నగదు నా ఖాతాలోకి జమ అవుతుండడంతో పిల్లల చదువుల ఖర్చులకు ఢోకా లేకుండా పోయింది. వచ్చిన నగదుతో మా పిల్లల చదువు చక్కగా సాగుతోంది. జగనన్న రుణం తీర్చుకోలేనిది.

– సుజాత, విద్యార్థి తల్లి, ఐరాల

చదువుకు ఆటంకం లేదు



మాది పేద కుటుంబం. నా భర్త నేను రోజు కూలీకి వెళితే గానీ కుటుంబం గడవదు. అలాంటిది పిల్లల పుస్తకాలు, బట్టలు, చదువు కోసం అయ్యే ఖర్చు భరించలేక పోయేదాన్ని ఆడపిల్లను చదివించడం భారంగా మారింది. ముఖ్యమంత్రి జగనన్న అమ్మ ఒడి ద్వారా ఏటా రూ.15 వేలు అందిస్తుండడంతో నా బిడ్డ చదువుకు ఆటంకం తొలగిపోయింది. ఆర్థిక భరోసా కలిగింది.

– రోజా, వడ్డిపల్లె, ఐరాల

జగనన్నకు రుణపడి ఉంటాం



మా అబ్బాయి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. అమ్మ ఒడి పథకం ద్వారా నా బ్యాంకు ఖాతాలో రూ. 15 వేలు జమయ్యాయి. ఈ పథకం పేద విద్యార్థులకు ఓ వరంగా మారింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పేద విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేశారు. జగనన్నకు రుణపడి ఉంటాం

– లలిత, జంగాలపల్లె, ఐరాల

ఇబ్బందులు లేకుండా చదువు



జగన్ మామయ్య ఇస్తున్న ప్రోత్సాహంతో బాగా చదువుకుంటున్నాను. మా అమ్మ ఖాతాకు నాలు గేళ్లుగా అమ్మ ఒడి కింద రూ.13 వేలు జమ అవుతోంది. ఈ సాయంతో మాకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చుతుంది. చదువుకోడానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులూ ఎదురవ్వడం లేదు. ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు కూడా మారిపోయాయి.

– నిత్య, 8వ తరగతి, ఐరాల

ఉగాది శుభాకాంక్షలు


శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా వాసులు ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. భగవంతుడి ఆశీస్సులతో అందరికీ శుభం జరగాలని ఆకాంక్షించారు.

ప్రచారంలో జగనన్న సైన్యం


పెరుమాళ్లకండ్రిగలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చిత్తూరు రూరల్: ఎన్ని పార్టీలు జతకట్టినా జగనన్న సైన్యం బెదరదని జెడ్పీటీసీ ఎం.ఎస్‌బాబునాయుడు అన్నారు. చిత్తూరు మండలంలోని పెరుమాళ్లకండ్రిగ గ్రామంలో సోమవారం ఉత్సాహంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందంటే అది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనేనన్నారు. గత ప్రభుత్వంలో కేవలం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ పథకాలను లబ్ధి చేసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో కులాలు చూడకుండా ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. మళ్లీ ఇలాంటి ప్రభుత్వాన్ని చూడాలంటే ఓటు అనే ఆయుధంతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమరనాథ్‌రెడ్డి, సంపత్, సాము, ప్రసాద్, దిలీప్, సురేష్, జీవరత్నం, రాబర్ట్, ప్రభాకర్, భాస్కర్‌నాయుడు, పరంధామయ్యనాయుడు, పాండియన్, రాజేంద్ర, దేవేంద్రరెడ్డి, శేఖర్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి



ఎన్నికల ప్రచారంలో ఓటర్లతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి, ప్రజలకు నమస్కారం చేస్తున్న విజయానందరెడ్డి

గుడిపాల: జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి పట్టాలెక్కిందని, మరింతగా ముందుకు పోవాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. మరకాలకుప్పం పంచాయతీలో సోమవారం సర్పంచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్‌గుర్తుకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళలు ప్రతి గడప వద్ద విజయానందరెడ్డికి హారతులు తీసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మరో 30 రోజులు గడువున్న ప్రస్తుత తరుణంలో కలసికట్టుగా గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ ఇవ్వని సంక్షేమం అభివృద్ధిని సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. ఎన్నికల హామీలను 99శాతం అమలుచేసి పేదల ఆర్థిక స్థితిగతులను మార్చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని చెప్పారు. ఎన్ని జెండాలు జతకట్టినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో తిరుగుతుంటే ఆడపడుచులు అందరూ జగనన్నకు అండగా ఉంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, సర్పంచులు రజనీకాంత్, మధుసూదన్‌రెడ్డి, మధుసూదన్ రాయల్, జయకోడి, గుణవతి, ప్రవీణ్, విక్టర్, మణి, సుధాకర్‌నాయుడు, రమేష్, నవీన్, ఎంపీటీసీలు మొగిలిరెడ్డి, యోవాన్, చిట్టి, వైఎస్సార్‌సీపీ నాయకులు కారిమేఘన్, వెంకటేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మనోహర్‌రెడ్డి, కలైఅరసి, ఆదికేశవులురెడ్డి, రెడ్డెప్ప, జయశంకర్‌రెడ్డి, నాని, భాస్కర్‌రెడ్డి, క్రిష్ణమూర్తితో పాటు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పచ్చనపల్లిలో విజయానందరెడ్డి పర్యటన

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం పచ్చనపల్లి పంచాయతీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 6.30 గంటలకు పర్యటన ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొనాలని మండల నాయకులు పేర్కొన్నారు.

ఇంటి వద్దే ఉచిత వైద్యం


గుడిపాల: వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ అనుష

గుడిపాల: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పైసా ఖర్చులేకుండా, సమయం వృథా కాకుండా ఇంటివద్దే వైద్యసేవలు అందుతున్నాయని బొమ్మసముద్రం పీహెచ్‌సీ డాక్టర్ అనుష అన్నారు. మండలంలోని 197రామాపురంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 65 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సరస్వతి, దివ్య, శశి, అనురాధ, అశ్విని పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

తవణంపల్లె: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. మండలంలోని పల్లెచెరువులో 50 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు, గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. గోవిందరెడ్డిపల్లెలో వైద్యాధికారి వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భిణులు, బాలింతలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రాజామణి, హెల్త్ అసిస్టెంట్లు సుబ్రమణ్యంరెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ


విద్యార్థి అర్జున్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్

చిత్తూరు కలెక్టరేట్ : చెస్ పోటీల్లో ఒకటో తరగతి విద్యార్థి అర్జున్ ప్రతిభ చాటినట్లు నగరంలోని న్యూయార్క్ పాఠశాల ప్రిన్సిపల్ చిత్ర తెలిపారు. ఆ పాఠశాలలో సోమవారం ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తిరుపతి జిల్లా పాకాల మండలంలో ఏపీ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించగా ఆ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి అర్జున్ ప్రథమస్థానంలో నిలిచినట్లు తెలిపారు.

సంక్షేమ సారథికి అండగా నిలవండి

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్


కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

యాదమరి(పూతలపట్టు): ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. మండలంలోని వరదరాజులపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వారు పొందిన ప్రభుత్వ పథకాలు, లబ్ధిని వివరించారు. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ మనమందరం బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుంటే ప్రజలకు మరింత సంక్షేమం అందుతుందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎన్నికల ముందువరకు మాయమాటలతో నమ్మించి, ఎన్నికల తరువాత టీడీపీ తీరును 2014 నుంచి 2019 వరకు గుర్తు తెచ్చుకోండి అని చెప్పారు. వాళ్లు గెలవడం కోసం ఎన్ని కుట్రలకైనా వెనుకాడరని తెలిపారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీ పేరుతో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు బంధువులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకా ఎటువంటి వివక్ష చూడకుండా కేవలం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఈ సంక్షేమ పథకాల ద్వారా తెలుగు తమ్ముళ్ల కుటుంబాలు కూడా ఐదేళ్లలో లక్షలకు పైగా లబ్ధిని పొందినట్లు తెలిపారు. ఇప్పుడు పొందిన లబ్ధి కన్నా మరింత లబ్ధిని పొందాలంటే మరొకసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. అంతేగాక వైఎస్సార్‌సీపీ గెలుపులో యువత పాత్ర కీలకమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో నిరుద్యోగభృతి పేరుతో చంద్రబాబు యువతను మోసం చేశారని తెలిపారు. డ్వాక్రా మహిళలు, రైతన్నలకు రుణమాఫీ చేస్తానని తప్పుడు హామీలు ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చాక రూ.2.5 లక్షల కోట్లను ప్రజాసంక్షేమానికి ఖర్చు చేశారని వివరించారు. పాలనాపరంగా పలు సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నారని, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్నారు. అసలు టీడీపీకి ప్రజల్లో బలం ఉంటే ఎవరితోనూ పొత్తులు లేకుండా ఎందుకు పోటీ చేయలేకపోతోందని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు భవిష్యత్తు కోసం ఆలోచించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు.

ఇఫ్తార్ విందులో సునీల్‌కుమార్


ఇఫ్తార్ విందులో వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లిలు

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని 14వ కండ్రిగలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, విందును ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు లలితకుమారి, మనోహర్‌రెడ్డి, మనోహరన్, సురేంద్రారెడ్డి, బాలకృష్ణా రెడ్డి, సర్పంచ్ తపరిస్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ వైఎస్సార్ సీపీ డైరెక్టర్ కబీర్, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం నాయుడు, ముస్లింలు, నాయకులు పాల్గొన్నారు.